విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

గురువారం 04. ఏప్రిల్ 2024

రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : తమ్మగంటి

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మగంటి సూరి నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మొదటి జాబితాలో నాకు అసెంబ్లీ టికెట్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న నాకు నియోజ కవర్గ ప్రజల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు నా విజయానికి నాంది పలుకుతారని, ఇప్పటి వైసీపీ ఐదేళ్ళ నుండి ఏ సంక్షేమ పథకాలు నెరవేర్చిందో చెప్పాలని ఇప్పుడున్న మోడీ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ఇ. కార్యక్రమంలో అడ్డాల రామచంద్రరావు టి వంశీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడవద్దు

పిల్లలను ఎన్నికల కార్యక్రమాల్లో వినియోగించకూడదు

రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో విభిన్న ప్రతిభావంతులను కించపరిచే పదాలను వాడవద్దని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. కుంటి ప్రభుత్వం, గుడ్డి ప్రభుత్వం లాంటి పదాలను వాడటం వల్ల దివ్యాంగుల మనోస్థైర్యం దెబ్బతింటోందని, వారు తీవ్ర మనస్థాపం చెందుతూ తమకు ఈ మేరకు విజ్ఞప్తి చేశారని చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కూడా ఇతరులను కించపరిచే పదాలను ప్రచారంలో వాడకూడదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ గురించి ముందుగా వివరించారు. జాబితా ప్రకటించిన తరువాత, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 10వేల కొత్త ఓటర్లను చేర్చామన్నారు. కొత్త ఓటర్లు ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వరకు అవకాశం ఉందన్నారు. ఇప్పుడు కేవలం ఓట్ల చేర్పింపు మాత్రమే జరుగుతుందని, మిగిలిన వాటికి అవకాశం లేదని తెలిపారు. 18 ఏళ్లలోపు బాల బాలికలను రాజకీయ కార్యకలాపాల్లో వినియోగించకూడదని చెప్పారు. పార్టీల ప్రచారం, పాంప్లెట్లు, జెండాల పంపిణీ, ర్యాలీలు, నినాదాలు ఇవ్వడంతోపాటు, రాజకీయ పార్టీలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పిల్లలను వినియోగించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల్లో ఉన్న హోర్డింగులను రాజకీయ పార్టీల ప్రచారానికి కేటాయించబోమని తెలిపారు. ప్రయివేటు భవనాలు, ఇళ్లలో ఒక స్టిక్కర్, చిన్నపాటి జెండా లేదా బ్యానర్‌ను పెట్టుకోవచ్చని, అయితే ఆ ఇంటి యజమాని నుంచి అనుమతి పత్రం తీసుకొని, 3 రోజుల్లో సమర్పించాలని సూచించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు చేసే వ్యయం అంతా పార్టీ ఖాతాలోకి వెళ్తుందని, నామినేషన్ దాఖలు చేసిన తరువాత అభ్యర్థి ఖాతాలో లెక్కిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్డి అనిత, వివిధ నియోజకవర్గాల ఆర్ఓలు, నోడల్ ఆఫీసర్లు, తాశిల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నర్సింహరావు, రమేష్‌కుమార్, సోములు తదితరులు పాల్గొన్నారు.

మీ గౌరవాన్ని, విలువను కాపాడే బాధ్యత నాదే..

ఎస్‌కోట గెలిస్తే ఎంపిగా ఝాన్సీ గెలిచినట్లే..

మండల వైసీపీ సమావేశంలో మంత్రి బొత్స వెల్లడి

విశాలాంధ్ర-జామి: మీమండలంలో, మీ గ్రామాలలో మీకున్న గౌరవానికి, విలువకు ఏమాత్రం డోకా లేకుండా చూసుకునే బాధ్యత నాదేనని, ఇప్పటి వరకు మీతో ఉన్న అనుభందం కన్నా మరింత అనుభందం పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కుమరాంలో శ్రీదేవి కళ్యాణవేదికలో మండల వైసీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ అధ్యక్షతనజరిగిన ఈసమావేశానికి మంత్రి బొత్స ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన నేతలు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ఎస్‌కోటలో ఎమ్మెల్యే గెలిస్తే ఎంపి కూడా గెలుస్తారని, ఇది చరిత్ర చెబుతోందని గుర్తు చేసారు. గ్రామాలలో చిన్నపాటి విభేదాలు ఉన్నా వాటిని సర్దుబాటు చేసుకుని అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జామి మండలంలోని నేతలతో తనకు ఎంతో కాలంనుంచి సాన్నిహిత్యం ఉందని గతంలో పలు సంఘటనలు గుర్తు చేసారు. మీకు ఏకష్టం వచ్చినా స్థానిక ఎమ్మెల్యే, ఎంపితోపాటు తానుకూడా ఉన్నానని భరోసా ఇచ్చారు. పార్టీలోనుంచి వెళ్లిపోయిన వారిగురించి ఆలోచన చేయవద్దని, ఎవరు వెళ్ళినా మనం మాత్రం మన ఓటుబ్యాంకును జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. అయినా వెళ్ళిన వారికి కూడా బుద్దుండాలి కధా అని ఎద్దేవా చేసారు. గ్రామాలలో మీరు ఏ హామీలు ఇచ్చినా అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేసే బాధ్యత నాదే నని హామీ ఇచ్చారు. భీమసింగి చక్కెర కర్మాగారం స్థానంలో మరో పరిశ్రమను ఏర్పాటు చేస్తామని, వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా మంచి జరిగిందంటే అది నావల్లే జరుగుతుంది అని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి సైతం మన రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. జగన్‌మోహనరెడ్డిని ముఖ్య మంత్రి చేసేవరకు ప్రతీ కార్యకర్త సైనికుడిగా పోరాడాలన్నారు. ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి మాట్లాడు తూ నియోజకవర్గంలో అభివృద్ది జరిగిందంటే అది నాహాయాంలోనేనని గుర్తించాలన్నారు. ప్రతిపక్షాల వారు తనపై వ్యక్తి గతంగా ఆరోపణలు చేస్తున్నా రని, వారు చేసే అభివృద్ధి చెప్పలేకపోతున్నారని అన్నారు. ఈసమావేశంలో ఎస్‌కోట పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, గిరిజనకార్పోరేషన్ ఎండి శోభాస్వాతీరాణి, జెడ్‌పిటిసి గొర్లె సరయు, సీనియర్ నేతలు పి.సంజీవి, చలుమూరు సత్యారావు, అల్లు పద్మ,గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, మండల యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవి, జెసిఎస్ మండల చైర్మన్ సీరెడ్డి చంద్రునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీ భవిష్యత్తు నాదీ బాధ్యత..

టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జునకు లోకేష్ సూచన

విశాలాంధ్ర-చీపురుపల్లి : తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టికెట్ విజయనగరం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జునకు కేటాయించకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన, నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పార్టీ నాయకులు మంగళవారం మధ్యాహ్నం విజయవాడలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశారు. చీపురుపల్లి అసెంబ్లీ స్థానం కళా వెంకట్రావుకు కేటాయించడంతో నాగార్జున తీవ్ర భావోద్వేగానికి గురవడంతో విజయవాడకు రావాలని నాగార్జునకు లోకేష్ పిలుపు రావడంతో నాలుగు మండలాల నాయకులతో కలిసి ఆయన విజయవాడ బయలుదేరి వెళ్లారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయాక, చీపురుపల్లిలో ఓటమిపాలయ్యాక ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల సమస్యలపై జిల్లాలో మొట్టమొదట రోడ్డెక్కింది నాగార్జునేని... ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారని నాలుగు మండలాలు నాయకులు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. లిఈ సందర్బంగా లోకేష్ మాట్లాడుతూ పార్లమెంట్ అధ్యక్షులు పదవి రాజీనామా వెనక్కి తీసుకోని, జిల్లాలో ఎన్నికలు ప్రచారంలో పాల్గొనాలి అన్నారు. నియోజకవర్గంలో 5సంవత్సరాలనుండి అతి చిన్న వయస్సులో పార్టీ కోసం బాగా పని చేశావు అన్నారు. నాగార్జున రాజకీయ భవిష్యత్తు చూసుకొనే బాధ్యత నాది అన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రచారం బాధ్యత తీసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు, తాడ్డే సన్యాసినాయుడు, సారేపాక సురేష్ బాబు, చనమాల మహేశ్వర రావు,ముల్లు రమణ,పిళ్ళా అప్పలనాయుడు, మహంతి రమణ మూర్తి, మహంతి అప్పలనాయుడు, సర్పంచులు, ఎంపీటీ సభ్యులు, మాజీలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థికి బిజెపి మద్దతు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: బీజేపీ విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ని బుధవారం అశోక్ బంగ్లాలో కలిసి వారి మద్దతు తెలిపారు. బీజేపీ పార్టీ సూచన మేరకు మేము వచ్చి కలవడం జరిగిందని, ఈ ఎన్నికలలో పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి విజయానికి మేమంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ తెలుగుదేశం-జనసేన-బీజేపీ %చీణారా% కూటమి నాయకులు నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని అన్నారు, విజయనగరం బీజేపీ తరపున నాకు సంఘీభావంగా మద్దతు ప్రకటించడానికి వచ్చిన అందరికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో సమన్వయము తో కలిసి పనిచేయడానికి ప్రణాళిక వేసుకుంటున్నామని తెలియజేసారు, ప్రజలందరూ ఈ రాక్షస పాలనను దించేయడానికి మే 13వ తేదీ పోలింగ్ రోజు కోసం ఎదురు చూస్తున్నారన్నారు, యువత, మహిళలు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలు నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడానికి, అదేవిధంగా నరేంద్ర మోడీ ని ప్రధాన మంత్రిని చేయాలని పట్టుదలతో ఉన్నారన్నారు. ఈ మూడు పార్టీల కలయిక వైకాపా విముక్తి ఆంధ్ర ప్రదేశ్ కోసం ఏర్పడిందని, ప్రజలందరూ ఈ కూటమికి పూర్తి మద్దతు తెలుపుతున్నారని అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కట్టాశెట్టి బాబు, జిల్లా కార్యదర్శి మజ్జి రమేష్ , %ాదీజ దీజీు% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇమంది అమ్మాజీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి గండికోట శాంతి గారు, పట్టణ సౌత్ జోన్ అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, ఈస్ట్ జోన్ అధ్యక్షులు కొండల శ్రీనివాస్, వెస్ట్ జోన్ అధ్యక్షులు పసుపు నాటి గిరిబాబు, రూరల్ అధ్యక్షులు కంది సీతారాం, సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు, పచ్చిపాల శ్రీనివాస్, సోమ మహేష్, ధనలక్ష్మి వెంకటలక్ష్మి, శంకర్, రాజేష్, జగన్నాథం, అప్పారావు దొర, అబ్దుల్ ఆధిల్, ప్రసాద్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జమ్ము రాంబాబు, బోర సూరి మరియు బీజేపీ సేవకులు పాల్గొన్నారు.

ఎండాకాలంలో అదనపు తరగతులు నిర్వహించరాదు..

మండల విద్యాశాఖ అధికారులు మోహన్ రావు, వర్మ

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఎండాకాలం అధికంగా ఉన్నందున ఏ ఒక్కరూ కూడా అదనపు తరగతులు నిర్వహించరాదని మండల విద్యాశాఖ అధికారులు కె.మోహన్ రావు-1, యు.వి.ఎస్.పి వర్మ-2 తెలిపారు. ఎండాకాలంలో ఉండాల్సిన పద్ధతులపై విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు కూడా ఇవ్వాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి కూడా ఆయా పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పాఠశాలలో ఉదయం 8.45 నిమిషాలకు 10.05 నిమిషాలకు 11.50 నిమిషాలకు విద్యార్థులకు తాగడానికి నీరు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. విలేజ్ క్లినికల్ అటాచ్ చేస్తూ ప్రభుత్వం సప్లై చేయబడిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని మోహన్ రావు ఆదేశించారు. విద్యార్థులకు ప్రస్తుతం , గ్రామీణ ప్రాంతాలలో ఎండ అధికంగా ఉన్నందున పై సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్ద, బావుల వద్దకు ఈతకు పంపరాదని, సరియైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలు పోయే అవకాశం ఉందని తెలిపారు. ఎండలు అధికంగా ఉన్నందున గొడుగులు వాడుకోవాలని తెలిపారు. నీరును అధికంగా సేవించాలని తెలిపారు. మండలంలో ఉన్న ఏ స్కూలు విద్యార్థికి వడదెబ్బ తగలకుండా చూడాలని ఆదేశించారు.ఆరోగ్య విషయాలపై విద్యార్థులు నిర్లక్ష్యంగా ఉండరాదు అని తెలిపారు.

వారం రోజుల్లో కొత్త పనులు ప్రారంభించాలి

మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పావని



విశాలాంధ్ర-మెరకముడిదాం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో కొత్తపనులు వారంరోజుల్లో ప్రారంభించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం పావని అన్నారు. బుధవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పావని ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లునుద్దేశించి ఆమె మాట్లాడుతూ పని ప్రదేశంలో నీడ, నీరు, మెడికల్ కిట్లు తప్పనిసరిగా ఉంచే భాద్యత ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లుదేనని ఆమె అన్నారు. ఎండలు తీవ్రంగా వున్న దృష్ట్యా పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు వుండాలన్నారు. గత సంవత్సరంలో అత్యధికంగా 100 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న మెరకముడిదాం, కొండలావేరు, చెల్లాపురం ఫీల్డ్ అసిస్టెంట్ లును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపిడి ఎం. శ్రీనివాసరావు, ఇంచార్జి ఏపిఓ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

నీటిని వృధా చేయొద్దు...

విశాలాంధ్ర-విజయనగరం : నీటిని పొదుపుగా వాడడం వల్ల భావితరాలు నీటి సమస్యకు గురికారనీ ప్రాణాధారమైన నీటిని పొదుపుగా వాడాలని జిల్లా గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షక ఇంజనీర్ బి ఉమాశంకర్ అన్నారు.ఆర్ డబ్ల్యు ఎస్ సమావేశ మందిరంలో మహారాజ అటానమస్ కళాశాల డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు నాలుగు నెలల ఇంటర్న్ షిప్ భాగంగా బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి ఆవశ్యకతను ఉమాశంకర్ విద్యార్థులకు సోదహరణంగా వివరించారు. తాగునీటి నాణ్యత పరీక్షా విధానం,సురక్షితమైన తాగునీరు పొందే విధానాలను తెలిపారు. జీవాధారమైన మైన నీటిని వృధా చేయరాదని సూచించారు. కార్యక్రమంలో డిఇఇ ఎవి మురళీ మోహన రావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ దుర్గా భవాని, జిల్లా వాటర్ క్వాలిటీ కన్సల్టెంట్ కె అప్పలరాజు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో పనివేళల మార్పు



విశాలాంధ్ర-గజపతినగరం: పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడి కేంద్రాల పనివేళల్లో మార్పు చేస్తూ ప్రభుత్వం శ్రీశిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసిందని గజపతినగరం అంగన్వాడి సెక్టార్ సిడిపిఓ నాగమణి తెలిపారు నేటి నుండి మే 31 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని మధ్యాహ్నం భోజనం అనంతరం చిన్నారులకు ఇంటికి పంపిస్తా అన్నారు కేంద్రాల్లో తాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. మే 1 నుండి 15వ తేదీ వరకు అంగన్వాడి కార్యకర్తలు మే 16 నుండి 30 వరకు అంగన్వాడి సహాయకులు వేసవి సెలవులను ఉపయోగించుకోవచ్చన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నెల్లిమర్ల పర్యటన వాయిదా

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్లలో ఈనెల 4న నిర్వహించనున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన రద్దయినట్లు జనసేన-టిడిపి-బిజెపి కూటమి అభ్యర్థి లోకం మాధవి వెల్లడించారు. నెల్లిమర్ల జనసేన కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని అందుకని నెల్లిమర్ల పర్యటన రద్దయిందని చెప్పారు. తదుపరి పర్యటన తేదీని ప్రకటిస్తామని చెప్పారు. సమావేశంలో టిడిపి నెల్లిమర్ల మండల అధ్యక్షులు కడకల ఆనంద్‌కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు, నాయకులు పతివాడ అప్పలనారాయణ, సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎమ్మెల్యే పడాల అరుణ పాల్గొన్నారు.

ఐఎన్‌టియస్ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘనవిజయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ చైతన్య సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఐఎన్‌టిఎస్ ఓ.(ఇంటర్నేషనల్ ఫిష్టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) పరీక్షలో 'సెకండ్ 'లెవెల్ కు స్థానిక రింగ్ రోడ్డు, కామాక్షి నగర్ పాఠశాలల నుండి 430 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కు ఎంపిక అయినట్లుగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు తెలియజేస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు ఈ పరీక్షకు సెకండ్ లెవెల్ లో 430 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని అందులో 260 మందికి బహుమతులు మెడల్స్ రావడం జరిగిందని ప్రత్యేకించి ఈ బ్రాంచ్ కు సంబంధించిన 198 మంది విద్యార్థు లలో ఐదుగురు విద్యార్థులకు లాప్ టాప్ లు, ట్యాబులు, స్మార్ట్ వాచెస్ ,బ్యాగులు బహుతులుగా అందించడం జరిగిందని తెలియజేశారు. వీరిలో 7.వ తరగతి చదువుతున్న బాలార్యన్ సిద్ధార్థ కు లాప్టాప్, సుధా హర్షవర్ధన్ 5.వ తరగతి విద్యార్థికి తన్మయి స్వాతి 9వ తరగతి విద్యార్థికి బహుమతులుగా ఇవ్వబడినవని 6గురు విద్యార్థులకు స్మార్ట్ వాచెస్, 6గురు విద్యార్థులక ుబ్యాగులు బహుమతులుగా ఇవ్వబడినవని మిగిలిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేయబడినవని తెలియజేశారు. ఈ విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల డీన్లు కే. సత్యనారాయణ, సూర్యచంద్ర, సాయి కిషోర్, అప్పలనాయుడు, ఉపాధ్యాయ వర్గం అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి విజయాలను భవిష్యత్తులో మరిన్ని సాధించాలని ఆశీస్సులను అందజేశారు.

రాజాం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా॥ తలే రాజేష్ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-రాజాం: రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి గా డా. తలే. రాజేష్ డా. తలే.రాజేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను, అప్యాయంగా పలకరిస్తూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఈ ఐదేళ్ళ పాలనలో ప్రజలకు చేసిన మంచినీ వివరించారు. మళ్ళీ సంక్షేమ, అవినీతిరహిత పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మరలా ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. మే 13న జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని, రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి గా డా. తలే. రాజేష్ అనే నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లావేటి.రాజగోపాల్ నాయుడు, జడ్పిటిసి బండి నరసింహులు, పిఎసిఎస్ అధ్యక్షులు వాకముళ్ళ.చిన్నం నాయుడు, వ్యవసాయ మండలి ఛైర్మన్ కోనారి అప్పారావు, జ్సీఎస్ మండల కన్వీనర్ కామోధుల శ్రీరంగం, పిఎసిఎస్ డైరెక్టర్ ముదిలి. జనార్ధన రావు, యూత్ పార్టీ అధ్యక్షులు గెడ్డాపు.అప్పల నాయుడు, వంజరాపు. విజయ కుమార్, వైస్ ఎంపీపీ లు యాలాల. వెంకటేష్ ,నక్క. వర్షిణి మోహన్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సామంతుల. వెంకట అప్పలనాయుడు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంపన్నులకో చట్టం, సామాన్యుడికో చట్టమా...?

- ఎస్ఎంఎస్ ఫార్మాకి అక్రమ ఇసుక, మట్టి ...

- మా దృష్టికి రాలేదంటున్న గనుల, పోలీస్ శాఖ

ఎస్ఎంఎస్ ఫార్మా గేట్లో అక్రమ ఇసుక ట్రాక్టర్ లోనికి ప్రవేశిస్తున్న దాచిన చిత్రం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ప్రజలందరికీ ఒకే రకంగా ఉండాల్సిన చట్టం సామాన్యుడి ఒకలాగా సంపన్నుడికి వేరేలా అమలుచేస్తున్న అధికార విధానానికి ప్రజలు నిర్ఘాంత పోతున్నారు. ఒక సామాన్య ప్రజలు గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుకను సమీపంలో ఉన్న నదుల నుంచి గెడ్డల నుంచి ఎంతో శ్రమకోర్చి ఎడ్లబండ్లపై తెచ్చు కుంటూ ఉంటే దానిని అడ్డగించే ప్రభుత్వ అధికారులు ట్రాక్టర్లు పై ఇసుకను,మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారి పట్ల మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యుడైతే ఇసుక, గ్రావెల్ కొనుక్కోవడం ఆర్థిక భారం కాబట్టి కష్టపడి చిన్న చిన్న గెడ్డలలో తవ్వుకుని తమ చిన్నపాటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇదే అదునుగా బడా కంపెనీలు అయినా ఎస్ఎంఎస్ ఫార్మాసిటికల్స్, హెచ్‌బిఎల్ కంపెనీలు తమ తమ అభివృద్ధి నిర్మాణాలకు అధికారికంగా టాక్స్ పే చేసి గవర్నమెంట్ దగ్గర కొనుక్కోవలసిన ఇసుకను అక్రమంగా చెరువుల నుండి గడ్డల అక్రమార్కుల తరలిస్తున్న ఇసుకను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడంతో పాటు సమాజంలో అక్రమార్కుల్ని పెంచిపోషిస్తున్నారు. ఏదైనా వస్తువు దొంగతనం జరిగితే ఆ వస్తువు దొంగతనం చేసిన వాడితో పాటు ఆ వస్తువును కొనుగోలు చేసిన వాడిని కూడా దొంగగా పరిగణించి పోలీసులు కేసుకట్టి కోర్టుకు అప్పగిస్తారు. అలాం టిది ఇసుక అక్రమ రవణా తప్పని తెలిసి కేవలం టాక్స్ డబ్బులు మిగులుతాయి అన్న ఉద్దేశంతో కంపెనీల్లోకి అక్రమ ఇసుకను కొనుగోలు చేస్తున్నా యి. ఆ కంపెనీల వైపు మాత్రం పోలీసులకు, గనులు శాఖకు చూసే ధైర్యంలేదు. ఎస్ఎం ఎస్ కంపెనీ మాజమాన్య ప్రతినిధులు మాత్రం స్టేజిల మీద బహిరంగ సభలో మాట్లాడు తూ స్థానిక ప్రజల అభివృద్ధికే తను కట్టుబడి ఉన్నానని చెప్పుకొస్తుంటారు. అక్రమార్కులకు అవకాశం కల్పించడం తద్వారా యువతను అక్రమాల వైపు ప్రేరేపించడం అతని చెప్పే అభివృద్ధి, శ్రేయస్సా అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అతి తక్కువ శాతం టాక్స్ మిగిలే ఇసుక, మట్టి వంటి వాటి దగ్గరే కంపెనీ అక్రమ విధానాన్ని అనుసరిస్తే మరి బయటకు తెలియని ఫార్మా రా మెటీరియల్ విషయంలో ఎంత అవినీతికి పాల్పడుతూ ఉన్నారో అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై ఎమ్మార్వో ప్రవళ్ళికను విశాలాంధ్ర వివరణ కోరగా విషయం తన దృష్టికి రాలేదని, శుక్రవారం వీఆర్వోను పంపించి దర్యాప్తు చేయించి తగు చర్యలు తీసుకుంటానని తెలియపరిచారు. అలాగే స్థానిక ఎస్సై సన్యాసి నాయుడును ప్రశ్నించగా ఈ విషయం తన దృష్టికి రాలేదని వెంటనే దీనిపై దృష్టి పెడతానని తెలియజేశారు.

బొబ్బిలి రాజులు మంత్రి పదవిలో ఉండి ఏంఅభివృద్ధి చేశారు ...?

- అభివృద్ధిపై సవాలు విసిరిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే శంబంగితోనే సాధ్యం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో స్థానిక రైల్వే జంక్షన్ వద్ద మేమంతా సిద్ధం నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జరిగిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ డా.వైవి సుబ్బారెడ్డి , విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ మేమంతా సిద్ధం కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వచ్చి మంచి స్ఫూర్తిని ఇచ్చారని ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యేగా తనను, పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన్ని చంద్రశేఖర్ లను అధిక మెజార్టీతో గెలిపించడానికి ఓటర్లు కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధికి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాల్లో నియోజకవర్గ అభివృద్ధికి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బేబినాయన, మంత్రి గా సుజయ్ కృష్ణ రంగారావులు ఏం అభివృద్ధి చేశారని? ఎలా ఓట్లు అడుగుతారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు ప్రశ్నించారు. 90శాతం నియోజకవర్గంలో బీసీలు రైతు బిడ్డని తనను గెలిపించుకోవాలని అన్నారు. టిడిపి నియోజకవర్గ పరిధిలో 90శాతం బీసీలు ఉన్న నియోజక వర్గంలో ఎమ్మెల్యే సీటు టిడిపి బీసీలకి ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఓటర్లు ఫ్యాను గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు కు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ కు మరో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మావుడి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు, అవినీతి రహిత పాలన అందించారని ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ పరిధిలో గల నాయకులు కార్యకర్తలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బొబ్బిలి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, ఈ ప్రాంత ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించిన ఘనత నాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని తెలిపారు. ఈ ప్రాంత తెలుగుదేశం నాయకులు తాతల, తండ్రులు పేర్లు చెప్పుకునే తిరగడం తప్ప.. గతంలో బొబ్బిలి రాజులు మంత్రిగా పదవిలో ఉండి ఈ ప్రాంతానికి ఏం అభివృద్ధి చేశారో? చెప్పాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు ఆధ్వర్యంలో మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చికి మేము సిద్ధం అని సవాల్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలన సాగిస్తూ.. అవ్వ తాతలకు ఒకటో తారీకు వారి ఇంటి ముంగిటికే పెన్షన్ అందిస్తే అది చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదవారికి ఇంటి వద్ద పెన్షన్ అందకూడదని వారిని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజులు తరబడి తిప్పాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ కు తన అనుచరుల చేత ఫిర్యాదుచేసి అవ్వ తాతలను అవస్థలు పెడుతున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, ఎంపీపీ శంబంగి లక్ష్మి, జడ్పిటిసి సభ్యులు సభ్యులు సంకిలి శాంత కుమారి, ఏఎంసీ చైర్మన్ బొమ్మనేని శ్రీనివాసరావు, బుడా మాజీ చైర్మన్ ఇంటి పార్వతి, జే సి ఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు, పార్వతీపురం నియోజకవర్గ పరిశీలకులు తూముల భాస్కరరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తూముల అచ్చుతవల్లి, మున్సిపల్ వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, గొలగాని రమాదేవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఖాన్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బొబ్బిలి టిడిపి కూటమి అభ్యర్థి బేబీ నాయన

విశాలాంధ్ర-రామభద్రపురం: టీడీపీ నాయకులు కార్యకర్తలు బొబ్బిలి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని బేబీ నాయన అన్నారు. బుధవారం తారాపురంలో ఓ శుభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు రాష్ట్రం అంతట తెలుగుదేశం పార్టీ వైపే గాలి వీస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయ మన్నారు. బొబ్బిలి నియోజక వర్గంలో ప్రజలందరూ తెలుగుదేశం వైపే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మడక, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బి సీతా రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ స్టేషన్లో చలివేంద్రం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్లో ప్రయాణీకుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కె.రమేష్ బుధవారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం ఏర్పాటుకు సహకరికంచిన దాత స్థానిక చిత్రాకళా స్టుడియో యజమాని రాజుతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ సేవకులుగా వాలంటీర్లను మార్చేందుకు ఒత్తిడి

ఎటు తేల్చుకోలేని సందిగ్ధంలో వారు..

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి లో వైసీపీ నాయకులు వాలంటీర్లను ప్రజా సేవకులుగా రాజీనామా చేసి పార్టీ సేవకులుగా మార్చేందుకు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని జన సేన పార్టీ ఇన్‌ఛార్జి విసినిగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి నియోజకవర్గంలో వైసీపీ ప్రచార సభలకు జనాలు తరలిరాక వైసీపీ నాయకులు వెంట మనుషులు లేకపోవడంతో వారి దృష్టంతా ఇప్పుడు స్థానిక వాలంటీర్లపై పడిందని జనసేన చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు ఆరోపించారు. వాలంటీర్లు అందరినీ పార్టీ సేవకులుగా దింపే ఆలోచనలో వారిపై అధికార పార్టీ నాయకులు తీవ్రంగా ఒత్తిడి చేసి రాజీనామాలకు దారి తీసే విధంగా చేయడం వలన అనేక మంది వాలంటీర్లు అసహనానికి గురవుతున్నారు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి ఇటు ప్రజలు మద్దతు లేక అటు ఉద్యోగులు కర్షకులు కార్మికులు ఎవరి మద్దతు కూడ కట్టుకోలేక ప్రజా సేవకులుగా ఉన్న వాలంటీర్లని ప్రలోభాలకు గురిచేసి వారిపై ఈ అధికార వైసీపీ పార్టీ నాయకులు. వైకాపా పార్టీ నీచ సంస్కృతికి పాల్పడుతుంది ఈ యొక్క సంస్కృతిని ప్రజలు ఎవరూ హర్షించరు అని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం నీచాతి నీచమైన చర్యగా భావిస్తూఉన్నాం అన్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని హెచ్చరించారు.

ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ : ఎంపీడీవో లక్ష్మీబాయి

విశాలాంధ్ర-మెంటాడ : సచివాలయ సిబ్బందితో పెన్షన్ దారులకు తమ ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు యమ్.పి.డి.ఓ లక్ష్మీబాయి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4, 5 తేదీల్లో రెండు రోజులపాటు పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ డబ్బులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ పంపిణీ చేసే సచివాల ఉద్యోగులు వాలంటరీ సహాయం తీసుకోకూడదని, ఎలాంటి రాజకీయ ప్రచారాలు కూడా చేయరాదని సూచించారు. పెన్షన్ దారులు ఎలాంటి వ్యయప్రాసాలకు గురి కాకుండా, ఉండాలని సచివాలయ ఉద్యోగులు తమ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ డబ్బులు అందజేస్తారని తెలిపారు. మండలంలో 7783 మంది పెన్షన్ దారులు ఉన్నారని రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.

జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం



విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని భూదేవి పేట గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ దాకి నారాయణ అప్పలనాయుడు ఆధ్వ ర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ ద్వారా చేతి వృత్తి వ్యాపారం చేసుకుంటున్న బీసీ సోదరులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్స్ ఇచ్చేవారని జగన్ రెడ్డి ఆదరణ లాంటి 30 పథకాలు రద్దు చేశారని జగన్ రెడ్డి రద్దు చేసిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు పున రిద్ధ ఇస్తామని శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో గంట్యాడ శ్రీదేవి క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ లు సకాలంలో పంపిణీ చేయాలి

ఎంపీడీవో జయంతి ప్రసాద్



విశాలాంధ్ర-గజపతినగరం: పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలని గజపతినగరం ఎంపీడీవో జయంతి ప్రసాద్ ఆదేశించారు బుధవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా పంపిణీ చేయాలని అన్నారు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లోని ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో 100 కుటుం బాలు చేరాయి.బుధవారం శృంగవరపు కోట నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి స్వగృహం లక్కవరపుకోటలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ సమక్షంలో వావిలపాడు గ్రామానికి చెందిన గోగాడ జగన్నాథం నాయుడు, గ్రామ మాజీ సర్పంచ్ గండి చిన వెంకటరామయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి.వీరికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వావిలపాడు గ్రామం అలాగే శివారు గ్రామాలైన సంజీవమెట్ట, కడకండ గ్రామాలకు చెందిన వారు ఉన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కోళ్ళ వారి కుటుంబం నిత్యం ప్రజలతో మమేకమై ఉంటారని అలాంటి కుటుంబం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించుంచుకుంటే ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి కోట్యాయాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, గుంటపల్లి దేముడు నాయుడు, బోజంకి మహేష్, నిరుద్యోగి అమ్మతల్లి నాయుడు, బంగారు నాయుడు, శానాపతి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత



విశాలాంధ్ర-బాడంగి: మండలం ఆనవరం గ్రామ సమీపంలోనే ఉన్న మామిడి తోట దగ్గర వంద మద్యం సీసాలు పట్టు కున్న మని ఎస్.ఐ జయంతి తెలిపారు.ఆ గ్రామానికి చెందిన యామలి శీను వాసు రావు వద్ద నుంచి వాటిని పట్టి కున్న మన్నారు.వాటి విలువ సుమారు 15 వేలు రూపాయలు ఉంటుందని చెప్పారు.కేసు నమోదు రిమాండ్ వంపిం.చమన్నారు.అదే విధంగా ఎవరైనా అక్రమం గా మద్యం సీసాలు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియ చేసారు.

గెలుపే మన ధ్యేయం

మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: అపర భగీరథుడు నారా చంద్రబాబు నాయుడు తోటపల్లి శంకుస్థాపన చేసి 1,50,000 ఎకరాలకు సాగు నీరు అందించే ఘనత చంద్రబాబుదేనని, సామదాన దండోపాయలు ఉపయోగించి సాయశక్తులా టీడీపీ గెలుపునకే కృషిచేద్దాం, రానున్న అసెంబ్లీ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలో గెలుపే ధ్యేయంగా ముందుకు ప్రజల్లోకి వెళ్దామని ఎన్డీఏ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం చీపురుపల్లి నియోజకవర్గంలో గల తెలుగుదేశం పార్టీకి చెందిన గరివిడి చీపురుపల్లి మెరకముడిదాం గుర్ల మండలాల ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు ఎన్డీఏ చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళా వెంకటరావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతూ దృశ్యాలతో సత్కరించారు ఈ సందర్భంగా కిమిడి మాట్లాడుతూ గెలుపే ధ్యేయంగా మనందరం ప్రజల్లోకి వెళ్దామని ఆయన పిలుపునిచ్చారు సామ దాన దండో పాయాలు ఉపయోగించి గెలుపే ధ్యేయంగా విజయం సాధించాలని ఆయన నొప్పివక్కానించారు. చీపురుపల్లి ప్రాంతం కరువు ప్రాంతం అని పూర్వం నుండి ఈ ప్రాంతంలో సుమారు 7 సంవత్సరాలకు ఓసారి పంటలు పండేవని ఆయన గుర్తు చేశారు అప్పట్లో చీపురుపల్లి నియోజకవర్గము కరువు ప్రాంతం పంటలు పండడానికి పండించడానికి సాగు త్రాగునీరు ఇబ్బందులు ఉండేవని ఆయన తెలిపారు భారతదేశంలోనే 27 తాలూకాలు 7 సంవత్సరాల ఒకసారి పంట పండే తాలూకాలు ఉండేవని అందులో చీపురుపల్లి తాలూకా ఒకటి అని ఆయన అన్నారు. 150 సంవత్సరాల క్రితం జమీందారీ వ్యవస్థలు ఉండేవని జమిందారి విధానంలో తోటపల్లి ఇతర సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడం వలన జమీందారీ కుటుంబాలు ఉన్నటువంటి ఏడు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని అప్పటి జమీందారీ ప్రభుత్వాలు మద్రాస్ హైకోర్టును 1901 లో ఆశ్రయించడంతో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం నిలిచిపోయిందన్నారు. అనంతరం దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వంగర మండలం సమీపంలో నారాయణ పురం ఆనకట్టను తీసుకురాగలిగారు అన్నారు నారాయణపురం ఆనకట్ట వలన సుమారుగా 70 సంవత్సరముల నుండి పంటలు పండుతున్నాయని ఆయన తెలిపారు. నాగావళి నది ద్వారా 47 టీఎంసీలు నీరును ఉపయోగించుకోవచ్చునని ఆయన అన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో ప్రారంభమైనటువంటి నాగావళి నది వలన ఒరిస్సా రాష్ట్రంలో 16 టీఎంసీలు నీరు ఉపయోగించినప్పటికీ మిగిలిన 31 టిఎంసిలు నీరు వృధా అవుతోందని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, అప్పటి నాయకులు కలమట మోహన్‌రావు, ప్రతిభాభారతి, చీపురుపల్లి ఎమ్మెల్యే గద్దె బాబురావు నిమ్మక గోపాలరావు తదితరులు అంతా కలిసి ఈ ప్రాంత నీటి సమస్యపై చంద్రబాబునాయుడు తో చర్చించామని ఆయన అన్నారు. నాగావళి నుంచి తోటపల్లి ప్రాజెక్టు ద్వారా సుమారు 1,50,000 ఎకరాలకు నీరు అందించి నిరుపయోగముగా ఉన్న 31 టీఎంసీల్ని ఉపయోగించుకోవచ్చు అని దానికి తగ్గట్టుగా సిడబ్ల్యుసి అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉందని చంద్రబాబు నాయుడుతో చర్చించామని ఆయన తెలిపారు. అక్కడ ఉన్నటువంటి వాటర్ రిసోర్సు ఎన్ని ఎకరాలకు ఆధారంగా అవుతుంది ఏ ఏ ప్రాంతాల్లో ఏ ఏ సందర్భాల్లో ఎంత నీరు వస్తుంది, ఇవన్నీ నీటి అంచనాలను సిద్ధం చేయమని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సిడబ్ల్యుసి అనుమతితో

నీటి సరఫరాపై డీటెయిల్ రిపోర్టు సిద్ధం చేసి సమర్పించామని ఆయన తెలిపారు 2003లో తోటపల్లి ప్రాజెక్టునకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని ఆయన మరొక్కసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి గరివిడి గుర్ల మెరక మోడీ ధామ్ మండలాల నాయకులు రౌతు కామ నాయుడు ఢర్ద్ సన్యాసినాయుడు మహిళా బలరాం, సారేపాక సురేష్ దన్నాన రామచంద్రుడు సేనాపతి శ్రీనివాసరావు బంగార్రాజు ధనుంజయ, నరసింహమూర్తి, ఎజిపురపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ల పై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటివద్దకే పెన్షన్లు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ రాజాం తెదేపా కార్యాల యంలో బిజెపి జనసేన నాయకులతో కలిసి మీడియాసమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో కోండ్రు మాట్లాడుతూ కనీసం రాజాం రోడ్లు మరమ్మత్తులు చెయ్యలేని అసమర్థ ప్రభుత్వం అని విమర్శించారు.సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించక పోవడానికి నిధులు కొరతే కారణం అని అన్నారు.ఎన్నికల కమీషన్.తెలుగుదేశం పార్టీ పై వైసీపీ విమర్శించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని సీఎం జగన్ ఎందుకు ఆదేశాలు జారీ చెయ్యలేక పోయారని ప్రశ్నించారు. ఈ నెల ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వకపోతే మరోకొద్ది రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అప్పుడు 4000 వేల చొప్పున మొత్తం 8వేలు ఇంటి వద్దకే పింఛన్ అందిస్తామన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించక పోవడానికి కారణం నిధులు కొరతే గాని ఎన్నికల కమీషన్ కాదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి సెర్ప్, సీఈవో మురళీధర్ రెడ్డి ఫించన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని టీడీపీ డిమాండ్ చేస్తోందని కోండ్రు అన్నారు.ఇకనైనా వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. జనసేన బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ గెలుపే లక్ష్యంగా కృషిచేస్తామని బిజెపి నాయకులు కోటగిరి నారాయణ రావు,జనసేన నాయకులు ఉర్లాపు పోలిరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో గురవాన నారాయణ రావు, రఘుమండల గణపతి,బిజెపి నాయకులు పాలవలస సింహాచలం, జొన్నాడ రంజిత్, మిత్తి రెడ్డి మధుసూదన రావు, గుడివాడ నాగరాజు,రమణ పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా : కోళ్ల

విశాలాంధ్ర-జామి: తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.10 కోట్లకు పైగా నిధులతో తానవరం గ్రామాన్ని అభివృద్ధి చేశానని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని ఎస్‌కోట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోళ్ళ లలితకుమారి గెలుపు దీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని తానవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా ఆమె ప్రతీ ఇంటికి వెళ్ళి తనకు, ఎంపి అభ్యర్థి శ్రీభరత్‌కు ఓటు వేయమని కోరారు. గతంలో నేను చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందని ఆమె వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్‌పై విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ, బీజేపీ నేతలు, స్థానిక టీడీపీ మండల నేతలు బండారుపెదబాబు, వర్రిరమణ, కొమ్మినేని శ్రీను, తానవరం నాయకులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల మిమ్స్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సిటూ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నెల్లిమర్ల మిమ్స్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఎస్.కోట పట్టణంలో బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు చెలికాని ముత్యాలు మాట్లాడుతూ విజయనగరం జిల్లా మిమ్స్ హాస్పిటల్ ఉద్యోగులు సంస్థ అభివృద్ధి కోసం 20ఏళ్లగా కష్టపడి పనిచేశారని, కరోనా కష్టకాలంలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సంస్థ అభివృద్ధి కోసం పనిచేసిన కార్మికులను అనేక రూపాల్లో యాజమాన్యం ఇబ్బంది పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 62 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదు. 2న ఉద్యోగులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. కాంప్లెక్స్ వద్ద రాస్తారోకు చేసి బైఠాయింపు నిర్వహించారు ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై, మహిళలపై పోలీసులు విరుచు కుపడ్డారు. తోపులాటలో మహిళల స్పృహ తప్పి పడిపోయారు. పోలీసులు అక్రమంగా 90మందిని అరెస్టుచేసి పోలీసుస్టేషన్‌లో పెట్టి కేసు నమోదు చేయటాని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే నిమ్స్ ఉద్యోగుల న్యాయ మైన సమస్యలు పరిష్కారం చేయాలని సిటు రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎర్రప్రగడ భాస్కరరావు, పి భాస్కరరావు, కండిపల్లి దేవుడు, జి.నాయుడు, బి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మజ్జి గౌరీ పండగకు విచ్చేయండి...

మాజీ మంత్రి కళాకు ఆహ్వానం పలికిన బైరిపురం నాయకులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గంలో గల మెరక ముడిదాం మండలంలోని బైరిపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మజ్జిగౌరీ దేవి పసిడికలశ పునఃప్రతిష్ట మహోత్సవమునకు లిపొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ని తెలుగుదేశం పార్టీ మెరకముదుదాం మండల ప్రధాన కార్యదర్శి కెంగువ ధనుంజయ ఆలయ కమిటీ సభ్యులు కెంగువ నరసింహమూర్తి లు ఆహ్వాన పత్రికను అందజేసారు.

గజపతినగరంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలోని మెంటాడ రోడ్డు న్యూ కాలనీ మామిడి బందకాలనీలలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ ప్రచారంలో జడ్పిటిసి గార తౌడు నాయకులు మండల సురేష్ బూడి వెంకటరావు కరణం ఆదినారాయణ గొర్లె సత్యం అప్పలనాయుడు పాల్గొన్నారు.

కొరటంలో 'జయహో బిసి'

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో కొరటం గ్రామంలో "జయహో బిసి" అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం- జనసేన- బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బేబీ నాయన ఉమ్మడి విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు హాజరయ్యారు. వారితోపాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల మండల నాయకులు కార్యకర్తలు కొరటం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమా లో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఇంటమ్మతల్లి తీర్థ మహోత్సవం

ఉత్సాహభరితంగా సాగిన ఎడ్ల పరుగు పందాలు

అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని వల్లంపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఇంటమ్మతల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళ, బుధవారాలలో 2,3తేదీలలో అత్యంత వైభవంగా జరిగింది. మొదటిరోజు 2వతేదీ మంగళవారం ఉదయం 6గంటల నుండి గ్రామంలోని భక్తులు పసుపు,కుంకాలు సమర్పించుకొని ధూప,దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.అలాగె రాత్రి 9 గంటలకు నరసన్నపేట వారిచే బాలనాగమ్మ బుర్రకథ కదు రమ్యంగా ప్రదర్శించబడింది. అలాగే 2వ రోజైనా బుధవారం మధ్యాహ్నం 3గంటల నుండి ఎడ్ల పరుగు పందాలు పోటాపోటీగా సాగాయి.ఎడ్ల పరుగు పందెంలో పాల్గొని విజేతలుగా నిలిచిన ఎడ్లబండ్ల యజమానులకు కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం రాత్రి 9గంటలకు గ్రామంలోని శెట్టిబలిజ యువజన సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో బాలు రైడర్స్ విశాఖపట్నం వారిచే నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువకులను ఉత్సాహపరిచింది.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కచాన్సుతోప్రజలను మోసగించిన జగన్ రెడ్డి

టిడిపి అభ్యర్థి కోండ్రు



విశాలాంధ్ర-వంగర : ఒక్క చాన్సుతో సీఎం జగన్ రెడ్డి ప్రజల నడ్డి విరిచారని రాజాం నియోజక వర్గ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలంలో బుధవారం నాడు నీలయ్యవలస, పటువర్ధనం, భాగేమ్మపేట, శ్రీహరిపురం, శ్రీహరిపురం ఆర్. ఆర్. కాలనీ పంచాయతీలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఓటర్ల ను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులకు సైకిల్ గుర్తుల పై ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.భావితరాల భవిష్యత్తు, యువతీ యువకుల భవిష్యత్తు బాగుపడాలంటే అది ఒక్క చంద్రబాబు తోనే సాధ్యం అని అన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్అన్నారు.రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదని ఏ గ్రామం కెళ్లినా వైసీపీ పాలనలోని ఐదేళ్ల ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందన్నారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు అని మండి పడ్డారు.అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని సీఎం జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు,పిన్నింటి మోహన రావు, ఉదయాన మురళీ కృష్ణ,ఎలుకల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీకోటమ్మ అమ్మవారి సిరిమాను సంబరం

సాయంత్రం 5గంటలకు సిరిమానును అధిరోహించిన పూజారి నాగభూషణం

వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిన కొట్టాం గ్రామం

ఎస్.ఐ గంగరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు

కోటమ్మతల్లి సిరిమానును కొట్టాం గ్రామంలో ఊరేగిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-శృంగవరపు కోట : అంగరంగ వైభవంగా ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్ప వల్లిగా పేరుగాంచిన కొట్టాం గ్రామదేవత శ్రీకోటమ్మ అమ్మవారి సిరిమాను సంబరం బుధవారం సాయంత్రం జరిగింది. సిరిమాను పూజారి రంధి నాగభూషణాన్ని గ్రామ పూజారి బంగారయ్య, గ్రామపెద్దలు శానాపతి కోటరావునాయుడు, శానాపతి చంద్రరావు, చైర్మన్ రమణబాబు, పోతురాజు పూజారులు, బురద పూజారులు తదితరులు కోటమ్మ ఇంటి నుండి గద్దె గుడి వద్దకు తోడ్కొని వచ్చి పూజాదికాలు చేసారు. పూజాదికాలు అనంతరం గద్దె గుడి నుండి మంగళ, డప్పు వాయిద్యాల నడుమ సిరిమాను వద్దకు పూజారిని తీసుకుని వచ్చారు. సిరిమానును సరిగ్గా సాయంత్రం 5.40 గంటలకు పూజారి రంధి నాగభూషణం అధిరోహించారు. సిరిమాను ముందర మూడు అంజలి రథాలపై తెరపల్లి వారి కుటుంబాలు ఎదురు రాగా సిరిమాను ముందుకు కదిలింది. ముందుగా సిరిమాను చుట్టూ సంప్రదాయంగా నెయ్యల కులస్థులు కోటమ్మ పచ్చడి దంచుతు రంగుల బూడిద జల్లుతు 'కోటమ్మా' అంటూ పలుసార్లు ప్రదక్షిణలు చేసారు. స్థానికంగా ఉన్న వందలాదిమంది యువకు లు, పెద్దలు సంప్రదా యంగా శ్రీకోటమ్మ అమ్మవారి సిరిమాను రథాన్ని ఊరి చివరన గల చిన్నమ్మ గుడి వరకు తాళ్లతో లాగుతూ తీసుకుని వెళ్లారు. కాగా కోటమ్మ అమ్మవారి సిరిమాను సంబరాన్ని తిలకించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు విజయవాడ, కర్నూలు, ఒరిస్సా, తెలంగాణ తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొట్టాం గ్రామంలోని మేడలు, మిద్దెలు తరలివచ్చిన వేలాదిమంది భక్తులతో కిక్కిరిసింది. కాగా శ్రీకోటమ్మతల్లిని గద్దె గుడిలో పెద్దఎత్తున మహిళలు, భక్తులు దర్శించుకుని పసుపు, కుంకుమలతో పాటు చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కోటమ్మతల్లి సిరిమాను సంబరాలను నిర్వహించారని. భక్తులు హర్షం వ్యక్తం చేసారు. ఇదిలాఉండగాఎత్తున మహిళలు, భక్తులు దర్శించుకుని పసుపు, కుంకుమలతో పాటు చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కోటమ్మతల్లి సిరిమాను సంబరాలను నిర్వహించారని భక్తులు హర్షం వ్యక్తం చేసారు. ఇదిలాఉండగా సిరిమాను సంబరంలో ఆలయ ఈఓ కె.నాగేంద్ర, గ్రామపెద్దలు శానాపతి చంద్రరావు, శానాపతి రమణబాబు, పాలధార పూజారి తెరపల్లి అప్పారావు, బురద పూజారి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా ఎస్.ఐలు గంగరాజు, మోహన్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

కోలగట్ల పై అనుచిత వ్యాఖ్యలు క్షమించరానిది

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగర బహిష్కరణకు గురైన కాళ్ళ గౌరీశంకర్ లాంటి వ్యక్తి, నిష్కలంక ప్రజానాయకుడు కోలగట్ల వీరభద్ర స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరానిదని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు, నాగవంశం డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, కనకల కృష్ణ మాట్లాడారు. విశ్వసనీయత లేని కాళ్ళ గౌరీ శంకర్ మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ప్రజాసేవే పరమార్థంగా నిరంతరం కృషి చేస్తున్న వీరభద్ర స్వామి లాంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గౌరీ దిగజారుదుతనాన్ని చూసి సిగ్గుపడుతున్నామన్నారు. ఎన్నికల సమయంలోనే ఇటువంటి కుయుక్తులకు పాల్పడడం గౌరీ శంకర్ కి అలవాటేనని అన్నారు. అర్బన్ బ్యాంకులో డమ్మీ మీటింగులు పెట్టి బ్యాంకును కొల్లగొట్టిన వైనం అందరికీ తెలిసిందేనన్నారు. మాన్సాస్ భూములు ఆక్రమించినట్లు ఆరోపించాడని అయితే ఆ విషయంపై మాన్సాస్ చైర్మన్‌గా ఉన్న అశోక్ గజపతిరాజు ఏ రోజూ మాట్లాడలేదని గుర్తు చేశారు. మాన్సాస్ వ్యవహారాల్లో గౌరీ వకాల్త పుచ్చుకున్నాడా అని ప్రశ్నించారు. తమ పదవీకాలంలో చేసినంత అభివృద్ధిలో ఇసుమంత కూడా ఏనాడు గౌరీ చేయలేకపోయాడని ఎద్దేవా చేశారు.మరోసారి నోరు జారితే గౌరీ బండారం బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో విశాఖపట్నం నుంచి ఎన్ని లారీలతో బియ్యం తెచ్చాడో మరిచిపోయాడని అన్నారు. గంటస్థంబం దగ్గర బట్టలకొట్టు లూటీ ఏ విధంగా జరిగిందో ఎవ్వరికీ తెలియదను కున్నాడా అంటూ మండిపడ్డారు. అంతే కాకుండా ఏకంగా అర్బన్ బ్యాంక్ కి శెటగోపం పెట్టిన ప్రబుద్ధుడు గౌరీ శంకర్ అన్న విషయం ప్రజలందరికీ తెలియదనుకున్నాడా అని ప్రశ్నించారు.దొడ్డి దారిన వచ్చిన పదవి తప్ప జీవితంలో మరే రాజకీయ పదవి అనుభవించని వ్యక్తి డిప్యూటీ స్పీకర్ లాంటి ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇకనైనా మానుకోవాలని అన్నారు. లేదంటే భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కనకల నాగవల్లి, అవనాపు రాజు, కాళ్ళ సూరిబాబు తదితర్లు పాల్గొన్నారు.